
సాక్షి పల్నాడు

శనివారం । 20 । మే । 2023



వేసవి విజ్ఞాన శిబిరం

గుంటూరు ఎడ్యుకేషన్: ఏసీ కళాశాల వద్ద ఉన్న ప్రభుత్వ ప్రాంతీయ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం జరిగింది. శుక్రవారం విద్యార్థులకు ఆంగ్ల భాషపై అవగాహన కల్పించారు.



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం శుక్రవారం 521.20 అడుగుల వద్ద ఉంది. సాగర్ జలాశయం నుంచి విడుదలవుతున్న నీటిని పూర్తిగా నిలిపివేశారు.

నిమ్మకాయల ధరలు



తెనాలిటౌన్: గుంటూరు జిల్లా తెనాలి మార్కెట్‌యార్డులో శుక్రవారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.1,800, గరిష్ట ధర రూ.3,200, మోడల్ ధర రూ.2,400 వరకు పలికింది.

న్యూస్‌రీల్

పల్నాడుకు ఇద్దరు ఏఎస్పీలు



ఆర్.రాఘవేంద్ర, ఏఎస్పీ

నరసరావుపేట: రాష్ట్ర ప్రభుత్వం పల్నాడు జిల్లాకు ఇద్దరు అదనపు ఎస్పీలును నియమించింది. రాష్ట్ర వ్యాప్తంగా పలువురు డీఎస్పీలకు ఇటీవలే జిల్లా అదనపు ఎస్పీలుగా పదోన్నతులు కల్పించింది. వారితో పాటు ఇప్పటికే పనిచేస్తున్న పలువురు అదనపు ఎస్పీలకు శుక్రవారం వివిధ ప్రదేశాల్లో కొత్త నియామకాలు ఇస్తూ రాష్ట్ర హోంశాఖ ఉత్తర్వులను జారీ చేసింది. ఆర్.రాఘవేంద్రను పల్నాడు జిల్లా ఏఎస్పీ (అడ్మిన్)గా నియమిస్తూ ఆదేశాలిచ్చింది. 2011 ఐపీఎస్ క్యాడర్‌కు చెందిన ఆర్.రాఘవేంద్ర రాయలసీమ ప్రాంతంలో సుదీర్ఘకాలం పని చేశారు. చివరగా కడప జిల్లా ఇంటిలిజెన్స్ డీఎస్పీగా విధులు నిర్వర్తించారు. రాఘవేంద్ర స్వగ్రామం అనంతపురం జిల్లా మడకశిర నియోజకవర్గం కురుబురపల్లి. పదోన్నతిపై పల్నాడు జిల్లాకు వస్తున్నారు. అలాగే వెయిటింగ్‌లో ఉన్న డీఎస్పీ ఎస్‌కే చంద్రశేఖర్‌ను పల్నాడుజిల్లా ఏఎస్పీ(నేరవిభాగం)గా నియమిస్తూ హోంశాఖ ఉత్తర్వులిచ్చింది. వీరిద్దరూ త్వరలోనే బాధ్యతలు స్వీకరించనున్నారు.

గుంటూరు ఏఎస్పీ (ఎల్‌అండ్‌ఓ)గా శ్రీనివాసరావు

నగరంపాలెం(గుంటూరు): గుంటూరు జిల్లా ఏఎస్పీ (లా అండ్ ఆర్డర్)గా కె.శ్రీనివాసరావు నియమితులయ్యారు. శుక్రవారం పలువురు ఏఎస్పీలను బదిలీ చేస్తూ రాష్ట్ర హోంశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఏఎస్పీగా వెయింటింగ్‌లో ఉన్న ఆయన గుంటూరుకు బదిలీయ్యారు. ఇప్పటి వరకు ఏఎస్పీగా కొనసాగిన పి.అనీల్‌కుమార్‌ను ఏసీబీ కేంద్ర కార్యాలయానికి బదిలీ చేయగా, అటాచ్‌మెంట్‌పై అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఏఎస్పీగా నియమించారు.

రీజినల్ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీగా ఈశ్వరరావు



నగరంపాలెం(గుంటూరు): రీజినల్ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీగా కె.ఈశ్వరరావు నియమితులయ్యారు. శుక్రవారం పలువురు అడిషనల్ ఎస్పీ (ఏఎస్పీ)లను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీసింది. ప్రస్తుతం గవర్నర్ ఇన్ రాజ్‌భవన్ ఏడీసీగా విధులు నిర్వహిస్తున్న ఈశ్వరరావును గుంటూరుకు బదిలీ చేశారు. ఈయన 2010 బ్యాచ్ గ్రూప్-1 అధికారి. గతంలో ఏలూరులో అడ్మిన్ ఏఎస్పీగా, గుంటూరు అర్బన్ (ఎల్‌అండ్‌ఓ) ఏఎస్పీగా విధులు నిర్వర్తించారు.

ఎనిమిది మందితో దుర్గగుడి వైదిక కమిటీ

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానానికి ఎనిమిది మందితో కూడిని వైదిక కమిటీని ఏర్పాటు చేస్తూ ఆలయ ఈవో భ్రమరాంబ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. వైదిక కమిటీలో స్థానాచార్య విష్ణుభట్ల శివప్రసాద్ శర్మ, వేద పండితులు వి.శ్యావశ్వ మహర్షి, యూవీఎల్ఎన్ సుబ్రహ్మణ్య ఘనాపాటి, ప్రధాన అర్చకుడు లింగంబోట్ల బద్రీనాథ్ బాబు, ఉప ప్రధాన అర్చకుడు బి. శంకర్ శాండిల్య, ముఖ్య అర్చకుడు యజ్ఞనారాయణ శర్మ, అర్చకుడు యూవీఎస్ మురళీధర్ శాస్త్రి, పీవీ రఘునాథ శర్మలను నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. వైదిక కమిటీ సభ్యులు ప్రతి రోజు నిర్వహించే విధులతో పాటు దేవస్థానం, ఉపాలయాల్లో జరిగే నిత్య, వార్షిక వైదిక కార్యక్రమాలు, వార్షిక పండుగలు ఆగమ శాస్త్రం ప్రకారం నిర్వహించేలా బాధ్యత వహిస్తుంది.

కీర్తి ఆకాసుమంత

- రాజనీతిజ్ఞుడు మాజీ సీఎం కాసు బ్రహ్మానందరెడ్డి
- జాతీయస్థాయిలో చెరగని ముద్ర వేసిన ఉద్దండులు
- ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా కీలక నిర్ణయాలు
- 92 బీసీ కులాలకు రిజర్వేషన్లు అమలు చేసిన దూరదృష్టి గల నేత
- పదుల సంఖ్యలో కేంద్ర సంస్థలను హైదరాబాద్‌కు తెచ్చిన ఘనులు
- నాగార్జునసాగర్ నిర్మాణం, సికింద్రాబాద్‌లో రైల్వే జోన్ ఏర్పాటు ఆయన హయాంలోనే..
- పేదలకు పక్కా గృహాలి వ్వాలని తొలిగా ఆలోచించిన మహోన్నత నేత
- నేడు కాసు బ్రహ్మానందరెడ్డి 30వ వర్ధంతి
- బీసీడేగా ప్రకటించిన బీసీ సంఘాలు

తనువు చాలించి మూడు దశాబ్దాలైనా చెరగని కీర్తి ఆయన సొంతం. సాధారణ రైతు కుటుంబంలో జన్మించి అంచెలంచెలుగా ఎదిగిన కాకలు తీరిన యోధుడు. ఉమ్మడి గుంటూరు జిల్లా ముద్దుబిడ్డ కాసు బ్రహ్మానందరెడ్డి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా ఆయన అందించిన సేవలు అజరామరం. మహారాష్ట్ర గవర్నర్, ఏఐసీసీ అధ్యక్షుడిగా ఆయన ఆ పదవులకే వన్నె తెచ్చారు.

– సాక్షి, నరసరావుపేట



ఇందిరాగాంధీతో కలసి నాగార్జున సాగర్ డ్యాంను పరిశీలించిన కాసు బ్రహ్మానందరెడ్డి (ఫైల్)

స్వాతంత్ర్య సమరంలో...

ఉమ్మడి గుంటూరు జిల్లా నాదెండ్ల మండలం చిరుమామిళ్లలో వెంకటకృష్ణారెడ్డి, శాయమ్మ దంపతులకు 1909 జూలై 28న కాసు బ్రహ్మానంద రెడ్డి జన్మించారు. తిరువనంతపురం వర్సిటీలో న్యాయశాస్త్ర పట్టభద్రుడయ్యారు. న్యాయవాద వృత్తి చేపట్టి పేరు ప్రఖ్యాతులు సాధించారు. 1936లో రాజకీయ ప్రవేశం చేశారు. జిల్లా బోర్డుకు జరిగిన ఎన్నికల్లో జస్టిస్ పార్టీ తరపున పోటీచేసి గెలిచారు. స్వాతంత్రోద్యమంలో చురుగ్గా పనిచేశారు. పలు మార్లు అరెస్టయ్యారు. లాఠీ దెబ్బలు తిన్నారు. మహాత్మా గాంధీని కలుసుకున్నాక ఆయన స్ఫూర్తితో ఖద్దరు వస్త్రధారణ చేపట్టారు. సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొన్నారు. జైలుకెళ్లారు. ఆంధ్రరాష్ట్రంలో నీలం సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పడిన తొలి క్యాబినెట్‌లో ఆర్థికశాఖ మంత్రిగా పనిచేశారు. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా 1964 ఫిబ్రవరి 21న ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రాన్ని బహుముఖ రంగాల్లో ప్రగతి బాట పట్టించారు. సొంత ప్రాంతం గుంటూరు, జిల్లా, పల్నాడు ప్రాంతం, నరసరావు పేట అభివృద్ధికి విశేష కృషి చేశారు. నరసరావుపేటలో విద్యాభివృద్ధికి ఎడ్యుకేషనల్ సొసైటీ స్థాపించారు.

సీఎంగా కీలక నిర్ణయాలు...

బాలికా విద్యకు అగ్ర ప్రాధాన్యమిచ్చారు. వారికి సెకండరీ స్థాయి వరకూ ఉచిత విద్య అందించారు. బాలికల కోసం ప్రత్యేక పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటుచేశారు. పంచాయతీరాజ్ వ్యవస్థను పటిష్టం చేశారు. జిల్లా పరిషత్‌లకు సంపూర్ణ అధికారాలిచ్చారు. ఆ రోజుల్లో రూ.10 కోట్ల ఎల్ఐసీ రుణంతో బలహీన వర్గాలకు తొలిసారి ఇళ్ల నిర్మాణం చేపట్టారు. స్వయానా క్రీడాకారుడైన ఆయన క్రీడలకు ప్రాధాన్యమిచ్చారు. హైదరాబాద్‌లోని లాల్ బహదూర్ స్టేడియం ఆయన హయాంలోనే నిర్మాణమైంది. బీహెచ్ఈఎల్, ఐడీపీఎల్, ఈసీఐఎల్, బీడీఎల్, హిందూస్థాన్ కేబుల్స్ వంటి పదుల సంఖ్యలో కేంద్రసంస్థలను హైదరాబాద్‌కు తీసుకొచ్చారు. విశాఖ ఉక్కు కర్మాగారం తదితర దిగ్గజ సంస్థల ఆవిర్భావంలో కీలక పాత్ర పోషించారు. సికింద్రాబాద్ కేంద్రంగా సౌత్‌సెంట్రల్ రైల్వే జోన్ నిర్మాణంలో కాసు కృషి ఎంతో ఉంది. బహుళార్థ సాధక ప్రాజెక్టు నాగార్జునసాగర్ నిర్మాణం ఆయన హయాంలోనే పూర్తయింది.

ఏఐసీసీ అధ్యక్షుడిగా...

బ్రహ్మానందరెడ్డి 1964 మొదలుకొని 1971 వరకూ ఏడేళ్లపాటు సీఎంగా పని చేశారు. తెలంగాణ ఉద్యమ తీవ్రత వల్ల పదవి నుంచి తప్పుకున్నారు. ఆ తర్వాత ఆరో ఫైనాన్స్ కమిషన్ చైర్మన్‌గా, కేంద్ర మంత్రిగా పనిచేశారు. ఎమర్జెన్సీ ఎత్తివేశాక 1977లో కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ఇందిరాగాంధీ రాజీనామా చేసినప్పుడు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షుడయ్యారు. ఆ మరుసటి ఏడాది ఇందిరాగాంధీతో విభేదాలు తలెత్తడంతో ఇందిరా కాంగ్రెస్ పేరుతో ఆమె వేరు కుంపటి పెట్టుకున్నారు. 1980లో తన నాయకత్వంలోని కాంగ్రెస్‌ను ఆయన ఇందిరా కాంగ్రెస్‌లో విలీనం చేశారు. రాజీవ్‌గాంధీ హయాంలో మహారాష్ట్ర గవర్నర్‌గా పని చేశారు. 1994 మే 20న కన్ను మూసిన బ్రహ్మానంద రెడ్డి చివరివరకూ విలువలకు కట్టుబడి జీవించారు.

బీసీ రిజర్వేషన్లు కాసు పుణ్యమే

బీసీ కులాలకు ప్రత్యేక రిజర్వేషన్లు కాసు బ్రహ్మానందరెడ్డి పుణ్యమే. ఆయన ముఖ్యమంత్రిగా ఉండగా 1970లో 92 బీసీ కులాలకు ప్రత్యేక రిజర్వేషన్లు అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అందుకే ఆయనను బీసీలు ఈనాటికీ మరిచిపోలేదు. నేడు ఆయన వర్ధంతిని బీసీడేగా ఘనంగా నిర్వహించేందుకు బీసీ సంఘాలు సిద్ధమయ్యాయి.

సీఎం పర్యటనపై సమీక్ష



సీఎం పర్యటనపై సమీక్షిస్తున్న ఎంపీ అయోధ్యరామిరెడ్డి, ఎమ్మెల్సీ తలశిల, గుంటూరు కలెక్టర్ తదితరులు

తాడేపల్లిరూరల్ : సీఆర్‌డీఏ పరిధిలో పేదలకు ఇస్తున్న ఇళ్లపట్టాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేయనున్న నేపథ్యంలో శుక్రవారం ఎంటీఎంసీ కార్పొరేషన్ కార్యాలయంలో సీఎం ప్రోగ్రామ్స్ కో–ఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలశిల రఘురామ్, రాజ్య సభ సభ్యులు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, గుంటూరు జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్‌తో సీఎం పర్యటన ఏర్పాట్లపై చర్చించారు. సమావేశం అనంతరం కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 26న పేదలకు ఇళ్లపట్టాలు పంపిణీ చేయాలని భావిస్తున్నారని, ఈ నేపథ్యంలో ఏర్పాట్లపై చర్చించేందుకు సమావేశమయ్యామని వివరించారు. సమావేశంలో గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ రాజకుమారి, సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, గుంటూరు జిల్లా అడిషనల్ ఎస్పీ అనిల్, ఎంటీఎంసీ కమిషనర్ శారదాదేవి, తాడేపల్లి తహసీల్దార్ మర్రిరెడ్డి నాగిరెడ్డి, మంగళగిరి తహసీల్దార్ రామ్‌ప్రసాద్, మంగళగిరి నార్త్‌జోన్ డీఎస్పీ రాంబాబు, ఎంటీఎంసీ డీఈ కృష్ణారెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారులు వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాబు వ్యాఖ్యలపై నిరసన



అమరావతి రాజధానిలో పేదలకు ఇచ్చే ఇళ్ల స్థలాలు సమాధులు కట్టుకోవడానికేనన్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి వ్యాఖ్యలకు నిరసనగా ప్రజలు భగ్గుమన్నారు. వైఎస్సార్ సీపీ, ఎమ్మెల్యే నంబూరు శంకరరావు నేతృత్వంలో శుక్రవారం అమరావతిలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. చంద్రబాబు దిష్టిబొమ్మను దహనం చేశారు.

– అమరావతి

మృత్యువులోనూ వీడని బంధం

- ఒకేరోజు తనువు చాలించిన సీఎస్సార్ మాస్టారు దంపతులు
- గురువుకు నివాళులర్పించిన రాజ్యసభ సభ్యుడు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి



సుబ్రహ్మణ్యేశ్వరరావు (ఫైల్)



పుష్ప లీలావతి (ఫైల్)

గుంటూరు ఎడ్యుకేషన్: అరవై ఏళ్ల వైవాహిక జీవితంలో ఎప్పుడు ఎడబాటు అనేది లేదు. ఒకరిని విడిచి, ఒకరు ఉండలేని బంధం వారిది. అందుకే ఎనిమిది పదుల వయసులో భర్త మరణాన్ని భరించలేని ఆ ఇల్లాలు పతి అంత్యక్రియలు పూర్తయిన కొదిసేపటికే తనూ తనువు చాలించింది. ఈ హృదయవిదారక ఘటన గురువారం గుంటూరులో జరిగింది. గుంటూరు నగరంలోని చౌత్రా సెంటర్లో నివసిస్తున్న చుండూరు సుబ్రహ్మణ్యేశ్వరరావు సంగడిగుంటలోని జీసీఎస్ఎస్ జూనియర్ కాలేజీ హైస్కూల్ (చలమయ్య హైస్కూల్)లో 1966 నుంచి గణిత శాస్త్ర ఉపాధ్యాయునిగా పని చేసి 1993లో ఉద్యోగ విరమణ చేశారు సీఎస్సార్ మాస్టారుగా సుపరిచితులైన ఆయన బోధనా పటిమతో ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దారు. ఆయన వద్ద చదువుకున్నవారు వివిధ రంగాల్లో ఉన్నతస్థాయిల్లో స్థిరపడ్డారు. 88 ఏళ్ల వయసులో అనారోగ్యంతో ఈనెల 18న ఉదయం గుంటూరులోని తన స్వగృహంలో ఆయన తుది శ్వాస విడిచారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఆయన భౌతికకాయానికి అదే రోజు సాయంత్రం అంత్యక్రియలు పూర్తి చేశారు. భర్త అంత్యక్రియలు పూర్తి చేసిన కొద్ది సేపటికే ఆయన సతీమణి పుష్పలీలావతి (83) భర్త వియోగాన్ని భరించలేక మానసిక వేదనతో తనవు చాలించారు. వీరికి ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. తల్లిదండ్రులు ఇద్దరూ ఒకే రోజున మరణించడంతో వారు తీవ్రంగా కలత చెందారు. సుబ్రహ్మణ్యేశ్వరరావు మాస్టారు వద్ద చదువుకున్న పూర్వ విద్యార్థి, రాజ్యసభ సభ్యుడు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి గురువారం గురువు, శుక్రవారం ఉదయం గురుపత్నీ పుష్పలీలావతి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన తమ గురువు సుబ్రహ్మణ్యేశ్వరరావు వద్ద చదువుకున్న రోజులను, ఆయన అందించిన నిస్వార్థ సేవలను గుర్తు చేసుకున్నారు.

వలంటీర్లు సేవా వారధులు

- సంక్షేమ పథకాలకు బ్రాండ్ అంబాసిడర్లు వారే
- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు



సత్కారం అందుకున్న వలంటీర్లతో మంత్రి అంబటి రాంబాబు, కలెక్టర్ శివశంకర్, తదితరులు



సభలో మాట్లాడుతున్న మంత్రి అంబటి

సత్తెనపల్లి: ప్రభుత్వానికి ప్రజలకు మధ్య సేవా వారధులు వలంటీర్లని, సంక్షేమ పథకాలకు వాళ్లే బ్రాండ్ అంబాసిడర్లని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు చెప్పారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణంలోని శరభయ్య గుప్తా హిందూ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో శుక్రవారం జిల్లాస్థాయిలో నిర్వహించిన 'వలంటీర్లకు వందనం' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. సంక్షేమ పథకాలను అర్హులకు అందించడంలో వలంటీర్ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తోందని కొనియాడారు. ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. అత్యుత్తమ సేవలు అందిస్తున్న వలంటీర్లను వరుసగా మూడో ఏడాదీ సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర పురస్కారాలతో గౌరవిస్తున్నామన్నారు. కలెక్టర్ లోతేటి శివశంకర్ మాట్లాడుతూ జిల్లాలోని వలంటీర్ల పనితీరు భేష్ అన్నారు. మరింత మెరుగ్గా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పల్నాడు జిల్లాలో 8,695 మంది వలంటీర్లను సత్కరించేందుకు ఎంపిక చేశామని పేర్కొన్నారు. ప్రతి నియోజక వర్గంలో ఐదుగురు వలంటీర్లకు సేవా వజ్ర అవార్డులు, మున్సిపల్, మండల స్థాయిలో మరో ఐదుగురికి సేవరత్న, మిగతా వారికి సేవమిత్ర అవార్డులను అందిస్తున్నట్లు వెల్లడించారు. సత్తెనపల్లి నియోజక వర్గపరిధిలో 1,271 మంది వలంటీర్లకు సేవ మిత్ర, 25 మందికి సేవ రత్న, ఐదుగురికి సేవ వజ్ర అవార్డులను మంత్రి అంబటి రాంబాబు అందజేశారు. మరో పదిరోజులపాటు జిల్లాలో పురస్కారాల ప్రదాన కార్యక్రమం కొనసాగుతుందని కలెక్టర్ వెల్లడించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, సత్తెనపల్లి ఆర్డీఓ బీఎల్ఎస్ రాజకుమారి, మున్సిపల్ కమిషనర్ కొలిమి షమ్మి, డీడీఓ మహాలక్ష్మి, మండల ప్రత్యేక అధికారి సుధాకర్, ఎంపీడీవో జీవీ సత్యనారాయణ, తహసీల్దార్ కె.నగేష్, నాయకులు బాసు లింగారెడ్డి, సంకటి నాగేశ్వరమ్మ, చలంచర్ల సాంబశివరావు, రమావత్ కోటేశ్వరరావు నాయక్, రాయపాటి పురుషోత్తమరావు, కళ్ళం విజయభాస్కరరెడ్డి, ఎమ్‌జెఎమ్. రాంలింగా రెడ్డి, శిరిగిరి గోపాల రావు, జూనెబోయిన హరీష్, నల్లబోతు శివనారాయణ, చిలుకా జయపాల్, షేక్ మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

సంగీత సద్గురువు అన్నమాచార్యుల జయంతి



కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి పార్థసారథి

పాత గుంటూరు:బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం అన్నమయ్య కళావేదికపై గాయత్రీ మహిళా సంగీత సన్మండలి ఆధ్వర్యంలో సంగీత సద్గురువు తాళ్ళపాక అన్నమాచార్యుల జయంతి మహోత్సవాలు భక్తి శ్రద్ధలతో జరిగాయి. కార్యక్రమాలను టి.ఆదిత్య వాణి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. సభలో ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.వి.ఎస్.బి.జి.పార్థసారథి మాట్లాడుతూ గాయత్రీ మహిళా సంగీత సన్మండలి ఆధ్వర్యంలో సంప్రదాయ సంగీతంతో పాటు అనేక సేవా కార్యక్రమాలను ప్రత్యేకంగా మహిళలు నిర్వహించటం అభినందనీయమన్నారు. అనంతరం అన్నమయ్య కీర్తనలతో నిర్వహించిన శాస్త్రీయ సంగీత కచేరీ శ్రావ్యంగా సాగింది. హేమాద్రి చంద్రకాంత్, బి. సురేష్ బాబు, ఎమ్. హరిబాబు వాయిద్య సహకారాన్ని అందించారు. కళాకారులు, అతిథులను సత్కరించారు. కార్యక్రమంలో సాహితీ సమాఖ్య కార్యదర్శి ఎస్.వి. ఎస్.లక్ష్మీనారాయణ, ఆలయ అధ్యక్షులు సిహెచ్.మస్తానయ్య పాల్గొన్నారు. సంస్థ ఉపాధ్యక్షురాలు మాధవపెద్ది మీనాక్షి , పాటిబండ్ల లలిత, డాక్టర్ రాజరాజేశ్వరి, కోశాధికారి విజయలక్ష్మి, కార్యదర్శి మంగాదేవి, ప్రధాన కార్యదర్శి ఎమ్.వై. శేషురాణి పర్యవేక్షించారు.



క్లుప్తంగా

రైతుల సంక్షేమం ప్రభుత్వ లక్ష్యం

వ్యవసాయ సలహా మండలి చైర్మన్ శివరామకృష్ణయ్య



గుంటూరు వెస్ట్: రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నల్లమోతు శివరామకృష్ణయ్య తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పంట కాలువల శుభ్రం చేయడానికి సంబంధించి రూ.5 లక్షల లోపు పనులను రైతు సంఘాలకు కేటాయించడం హర్షణీయమన్నారు. జిల్లా వ్యవసాయాధికారి ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 1700 క్వింటాళ్ల పచ్చిరొట్ట విత్తనాలను రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉంచినట్లు వివరించారు. కావాల్సిన వారు గ్రామ, వార్డు వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని కోరారు. 400 ప్యాకెట్ల మిరప విత్తనాలను అమ్మకానికి సిద్ధంగా ఉంచామని చెప్పారు. మార్క్‌ఫెడ్ ద్వారా శనగలను 504 మంది రైతుల నుంచి 1748 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశామన్నారు. కాలువలు శుభ్రం చేసే పనులను రూ. 5 లక్షలు దాటిన పనులను టెండర్‌ల ద్వారా అప్పగించనున్నట్లు వివరించారు. సమావేశంలో మార్క్‌ఫెడ్ జీఎం కృష్ణారావు, ఉద్యాన శాఖాధికారి సుజాత పాల్గొన్నారు.

చదివేది డిగ్రీ.. చేసేది బైక్ చోరీలు

- ద్విచక్ర వాహనం చోరీ కేసులో విద్యార్థి అరెస్ట్
- 8 ద్విచక్ర వాహనాలు స్వాధీనం



చోరీ కేసు వివరాలను వెల్లడిస్తున్న సీఐ అశోక్ కుమార్

నరసరావుపేట టౌన్: డిగ్రీ చదువుతూ చెడు వ్యసనాలకు బానిసై ద్విచక్ర వాహన దొంగతనాలకు పాల్పడుతున్న విద్యార్థిని అరెస్ట్ చేసి అతడి వద్ద నుంచి 8 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ అశోక్ కుమార్ తెలిపారు. శుక్రవారం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. చిలకలూరిపేట మద్దినగర్‌కు చెందిన షేక్ ఖాలీషా నరసరావుపేట పట్టణంలోని ఓ ప్రైవేటు కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతూ ఆ కళాశాల హాస్టల్‌లో ఉంటున్నాడు. రెండు నెలల క్రితం అతని స్నేహితుడి వద్ద కారు తీసుకొని ఖాలీషా శావల్యాపురం తిరునాళ్లకు వెళ్లి తిరిగి వస్తుండగా యాక్సిడెంట్ అయింది. కారు రిపేరు చేసేందుకు రూ.50 వేలు ఖర్చు అవుతుందని వాటిని ఇవ్వాలని యజమాని ఒత్తిడి తెస్తున్నాడు. డబ్బు కోసం ఖాలీషా ద్విచక్రవాహనాల దొంగతనాల మార్గం ఎంచుకున్నాడు. ప్రతిరోజు రాత్రిళ్లు పట్టణంలో సంచరిస్తూ ద్విచక్ర వాహనాలను అపహరిస్తున్నాడు. రామిరెడ్డిపేట రాధాసుందర కల్యాణ మండపం, సన్నిధి ఫంక్షన్ హాల్ వద్ద నిలిపి ఉన్న 8 ద్విచక్రవాహనాలను దొంగిలించి రైల్వే స్టేషన్ వెనుక భాగంలో ముళ్ల పొదల్లో వాటిని దాచాడు. దొంగిలించిన వాహనాల్లో ఒక వాహనంపై సంచరిస్తూ శుక్రవారం ఆర్‌యూబీ వద్ద తనిఖీలు చేస్తున్న సమయంలో పట్టుబడ్డాడు. విచారణలో పై నేరాలన్నీ తానే చేశానని నేరాన్ని అంగీకరించటంతో ద్విచక్రవాహనాలను అతడి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు నిందితుడిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు సీఐ తెలిపారు. సమావేశంలో ఎస్ఐ ఎన్.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

చుక్కల భూములకు చక్కని పరిష్కారం

- ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు
- వినుకొండలో అవగాహన సదస్సు



రైతులకు ధ్రువీకరణపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, కలెక్టర్ శివశంకర్

వినుకొండ(నూజెండ్ల): రెవెన్యూ వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చి వందల ఏళ్ల నుంచి ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పేర్కొన్నారు. కారంపూడి రోడ్డులోని బొల్లా కన్వెన్షన్ హాల్‌లో చుక్కల భూముల చిక్కులకు శాశ్వత పరిష్కారంపై రైతులకు అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ బొల్లాపల్లి మండలంలో ఆర్ఎస్ఆర్‌కు పైబడిన భూములను సర్వే చేసి హక్కులు కల్పించిన ఘనత తమదే అన్నారు. అగ్రహారం భూములపై పలుమార్లు ముఖ్యమంత్రితో పాటు శాసనసభ దృష్టికి తీసుకెళ్లి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సమస్యలకు పరిష్కారం చూపించినట్లు చెప్పారు. జిల్లా కలెక్టర్ శివశంకర్ మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో 31 వేల ఎకరాలు చుక్కల భూముల సమస్యలను పరిష్కరించామని చెప్పారు. అలాగే సాదాబైనామాలు, అగ్రహారం భూములు, ప్రభుత్వ భూముల్లో సాగు చేసుకుంటున్న వారికి కూడా హక్కులు కల్పిస్తున్నట్లు వివరించారు. వినుకొండలో వంద పడకల ఆసుపత్రి, ముస్లింలకు షాదీఖానా, కళాశాల, ఎస్టీ గురుకుల పాఠశాల, రైతు బజారు వంటి అనేక అభివృద్ధి పనులకు నిధులు కేటాయించామని, త్వరలోనే అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. అనంతరం ఐదు మండలాల్లో చుక్కల భూముల సమస్యల నుంచి విముక్తి పొందిన వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్, ఆర్డీఓ శేషిరెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ బత్తుల వెంకటేశ్వర్లుయాదవ్, ఎంపీపీలు పగడాల జయశ్రీ వెంకటరామిరెడ్డి, మేడం జయరామిరెడ్డి, వార్డు కౌన్సిలర్ షకీలా దస్తగిరి, ఆర్. కృష్ణానాయక్, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ గంధం బాలిరెడ్డి, మండల కన్వీనర్ దండు చెన్నయ్య పాల్గొన్నారు.

ఉద్యోగోన్నతులకు ఖాళీలను ప్రదర్శించాలి



సమావేశంలో యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కళాధర్

గుంటూరు ఎడ్యుకేషన్: ఉపాధ్యాయ ఉద్యోగోన్నతుల కౌన్సెలింగ్ ఖాళీలను ప్రదర్శించి, మాన్యువల్ విధానంలో నిర్వహించాలని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కళాధర్ కోరారు. బ్రాడీపేటలోని యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో శుక్రవారం సంఘ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్లస్ టూ పాఠశాలల కోసం పీజీటీ పోస్టులు, ఎంఈఓ-2 పోస్టులతో పాటు వందలాది స్కూల్ అసిస్టెంట్ పోస్టులను ఉద్యోగోన్నతుల ద్వారా భర్తీ చేస్తున్న దృష్ట్యా ప్లేసులతో సహా కౌన్సెలింగ్ నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. మాన్యువల్ విధానంలో ఖాళీలను చూపించి కౌన్సెలింగ్ నిర్వహించడం ద్వారా ఎక్కువ మంది ఉపాధ్యాయులు ఉద్యోగోన్నతులు తీసుకునేందుకు సుముఖత వ్యక్తం చేశారని తెలిపారు. సమావేశంలో జిల్లా సహాధ్యక్షుడు జి.వెంకటేశ్వర్లు, కార్యదర్శులు ఎం.గోవిందయ్య, ఎం. గురుబ్రహ్మం, ఎం.కోటిరెడ్డి పాల్గొన్నారు.

కాసు బ్రహ్మానందరెడ్డి వర్ధంతి సభ నేడు

వివరాలు వెల్లడించిన మాజీ మంత్రి కాసు

నరసరావుపేట: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి దివంగత మాజీ ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి(కేబీఆర్) వర్ధంతిని శనివారం నిర్వహించనున్నట్లు మాజీ మంత్రి కాసు వెంకటకృష్ణారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని తన గృహంలో శుక్రవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. పల్నాడు రోడ్డులోని ఎస్‌కేఆర్‌బీఆర్ కళాశాలకు ఎదురుగా ఉన్న కేబీఆర్ విగ్రహం వద్ద నివాళులర్పించనున్నట్లు పేర్కొన్నారు. నివాసం నుంచి విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు చెప్పారు. అందరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు. కేబీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే నాగార్జునసాగర్, శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టులు పూర్తి చేసినట్లు గుర్తు చేశారు. ఇతర రాష్ట్రాల్లో కరువు వస్తే ఆనాటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ కేబీఆర్ సహాయం తీసుకునేవారన్నారు. కేంద్రంలో కమ్యూనికేషన్‌శాఖ మంత్రిగా కేబీఆర్ ఉండగా అమెరికా, రష్యా, హాలెండ్ దేశాలకు సరాసరిగా మాట్లాడే ఎస్‌టీడీ సౌకర్యం కల్పించారన్నారు. ఏపీ ముఖ్యమంత్రిగా ఉండగా రాష్ట్రంలో 55 పెద్ద పరిశ్రమలు ఏర్పాటు చేసి ఆ రోజుల్లోనే 55 వేల మందికి ఉద్యోగాలు కల్పించారన్నారు. నాదెండ్ల మండలం చిరుమామిళ్ల గ్రామంలో జన్మించి తూబాడులో పెరిగి గుంటూరులో చదువుకొని మద్రాసులో లా చదివి రాజకీయాల్లోకి ప్రవేశించి దేశంలో రాష్ట్రపతి, ప్రధానమంత్రి పదవులు మినహా అనేక ఉన్నత పదవులను అధిరోహించారన్నారు. దేశానికి ఆరవ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్‌గా వ్యవహరించి తొలిసారిగా రాష్ట్రాలకు వనరులను కల్పించింది కేబీఆర్ అని కొనియాడారు.

స్మార్త వేద పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు

సత్తెనపల్లి: పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణంలోని వీరబ్రహ్మేంద్ర వేద స్మార్త పాఠశాలలో 2023–24 సంవత్సరానికి ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నిర్వాహకులు శుక్రవారం తెలిపారు. ప్రవేశం పొందగోరు విద్యార్థులు 12 ఏళ్లు నిండి ఉండాలన్నారు. కోర్సు కాలవ్యవధి 3/5 ఏళ్లు కాగా మూడేళ్లు కోర్సు పూర్తి చేసిన విద్యార్థికి రూ. 25 వేలు, ఐదేళ్లు కోర్సు పూర్తి చేసిన విద్యార్థికి రూ.50 వేలు ఆర్థిక సహకారం అందించబడుతుందన్నారు. ఉచిత వసతి, భోజన సౌకర్యం ఉంటుందని వివరించారు. దేవదాయ ధర్మాదాయ శాఖ నిర్వహించే అర్చక పరీక్షకు శిక్షణను ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ నెల 30వ తేదీ లోగా శ్రీ సనాతీ వీరబ్రహ్మేంద్ర ఆశ్రమం, గుంటూరు రోడ్, సత్తెనపల్లి, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్– 522403. ఇతర వివరాలకు 9491300312, 7989927520 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

అసాంఘిక కార్యకలాపాల కట్టడికి నిఘా

జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్



వేటపాలెం పోలీస్‌స్టేషన్‌ని పరిశీలిస్తున్న ఎస్పీ వకుల్ జిందాల్

వేటపాలెం: అసాంఘిక కార్యకలాపాల కట్టడికి నిఘాను పటిష్టం చేయాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వేటపాలెం పోలీస్‌స్టేషన్‌ను ఎస్పీ శుక్రవారం తనిఖీ చేశారు. ముందుగా సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. స్టేషన్‌లోని గదులను పరిశీలించారు. కేసులకు సంబంధించిన ప్రాపర్టీ వివరాలు ఎప్పటికప్పుడు రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. అనంతరం గ్రామ సచివాలయ మహిళా పోలీసులతో సమావేశం నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ ప్రారంభ దశలోనే నేరాలను అరికట్టడంలో మహిళా పోలీసుల పాత్ర కీలకమని తెలిపారు. సచివాలయ పరిధిలో జరిగే విషయాలను తెలుసుకుంటూ ఎప్పటికప్పుడు స్టేషన్‌లో తెలపాలని ఆదేశించారు. భార్య, భర్తల మధ్య విబేధాల గురించిన సమాచారం తెలుసుకొని వారిపై నిఘా వుంచి వారి ప్రవర్తనను ఎప్పటికప్పుడు స్టేషన్‌లో తెలియజేయాల్సి ఉంటుందన్నారు. ఇలా చేయడం వల్ల నేరాలను ప్రారంభదశలోనే అడ్డుకోవచ్చన్నారు. రౌడీలు, సస్పెక్ట్‌లు, పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. మహిళలు, చిన్న పిల్లలపై జరిగే నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఒంటరి మహిళలను గుర్తించి తరచూ వారి నివాసాలను సందర్శిస్తూ ఉండాలన్నారు. గ్రామ సచివాలయ మహిళ పోలీసులు సమర్థవంతంగా విధులు నిర్వహిస్తే నేరాలు సులువుగా నియంత్రించవచ్చన్నారు. స్టేషన్ పరిధిలోనే పోలీస్ సిబ్బంది వారి దత్తత గ్రామాలను వారానికి ఒకసారి కచ్చితంగా సందర్శించాలని ఆదేశించారు. గ్రామాల్లో ప్రజలతో మమేకమై గ్రామాల్లోకి ఎవరైనా కొత్తవ్యక్తులు వచ్చారా, వస్తేవారి వివరాలు తెలుసుకోవాలన్నారు. గంజాయి విక్రయిస్తున్న, తాగుతున్న వారి వివరాలు సేకరించాలని తెలిపారు. పేకాట, కోడిపందేలు ఇతర అసాంఘిక కార్యకలాపాల గురించిన సమాచారాన్ని తెలుసుకోవాలని తెలిపారు. వేటపాలెం కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలో నిధుల గోల్‌మాల్ కేసులో కోర్టులో చార్జిషీట్ వేశామని, ఈ కేసు కోర్టు పరిధిలో ఉందన్నారు. అనంతరం స్టేషన్ ఆవరణలో ఎస్పీ మొక్కలు నాటారు. కార్యక్రమంలో చీరాల డీఎస్పీ ఎస్ ప్రసాదరావు, రూరల్ సీఐ ఏ మల్లికార్జునరావు, జిల్లా స్పెషల్ బ్రాంచి ఎస్సై ఏ శ్రీనివాస్, సీసీ హరికృష్ణ, వేటపాలెం ఎస్సై జి సురేష్, రూరల్ ఎస్సై జనార్దన్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయ పునఃనిర్మాణానికి సహకరించాలని వినతి



యద్దనపూడి: ఆలయం పునఃనిర్మాణానికి సహకరించాలని కోరుతూ శుక్రవారం ఆలయ డెవలప్‌మెంట్ సమితి సభ్యులు, గ్రామస్తులు జిల్లా దేవదాయశాఖ సహాయ కమిషనర్ పానకాలరావుకు వినతిపత్రం అందించారు. మండలంలోని పోలూరు గ్రామంలో ఉన్న గంగాభ్రమరాంబ సమేత చెన్నుమల్లికార్జున స్వామి సుమారు 250 ఏళ్ల కిందట నిర్మించారు. ఆలయం పూర్తిగా శిథిలావస్థకు చేరి ఆలయం మొత్తం పల్లంగా ఉండటంతో వర్షపునీరు, మురుగునీరు గర్భాలయంలోకి చేరి స్వామివారి మూలవిరాట్‌లు సైతం మునిగిపోతున్నాయని... ముంచెత్తటంతో నూతన ఆలయం నిర్మించాలని గ్రామస్తులు నిర్ణయించుకున్నారు. ఈ మేరకు సుమారు రూ.2 కోట్లతో ఆలయ పునఃనిర్మాణం చేయాలని భావించి ఈ విషయాన్ని గ్రామస్తులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లటంతో ఏసీ పానకాలరావు ఆలయాన్ని సందర్శించి ఆలయ పరిసరాలను పరిశీలించారు. గ్రామస్తులు మ్యాచింగ్ కాంట్రిబ్యూషన్ కింద రూ.30 లక్షల చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని, దేవదాయశాఖ తరఫున గ్రాంటు మంజూరు చేయాలని కోరారు. ఏసీ పానకాలరావు ఆలయ పునఃనిర్మాణానికి శాఖాపరంగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని గ్రామస్తులకు తెలిపారు. కార్యక్రమంలో ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ శైలేంద్ర, ఈఓ జ్యోతి, అర్చకులు నూతలపాటి లలిత్‌ప్రసాద్, మల్లికార్జున శర్మ, దుర్గానాగేంద్రబాబు, పవన్‌కుమార్, ఆలయ కమిటీ సభ్యులు పర్చూరి అనంతనారాయణాచార్యులు, గడగొట్టు రాంబాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

డివైడర్‌ను ఢీకొట్టిన లారీ.. ఒకరి మృతి

సత్తెనపల్లి: ఎదుట లారీని తప్పించే క్రమంలో డివైడర్‌ను లారీ ఢీ కొట్టిన ఘటన పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణంలోని హోలీ ఫ్యామిలీ పాఠశాల ఎదుట శుక్రవారం చోటుచేసుకుంది. వివరాలు.. మొక్కజొన్న లోడుతో గుంటూరు నుంచి రాజస్థాన్ వెళ్తున్న లారీ పట్టణంలోని హోలీ ఫ్యామిలీ పాఠశాల ఎదుట ఎదురు వస్తున్న లారీని తప్పించే క్రమంలో ప్రహరీని బలంగా ఢీకొంది. ఈ ఘటనలో క్లీనర్‌గా పని చేస్తున్న మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని నిమ్మచి జిల్లాకు చెందిన దామి రాకేష్(28) అక్కడికక్కడే మృతి చెందాడు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా వైద్యశాలకు తరలించారు. లారీ ముందు భాగం పూర్తిగా దెబ్బతింది. ఘటనా స్థలాన్ని పట్టణ పోలీసులు పరిశీలించి కేసు నమోదు చేశారు.

రోడ్డు ప్రమాదంలో..

మేడికొండూరు: పెళ్లిరోజు విషాదం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులతో షాపింగ్ చేసేందుకు గుంటూరు వెళ్లారు. బైక్‌పై వస్తుండగా లారీ ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని పేరేచర్ల గుంటూరు బ్రిడ్జి వద్ద గురువారం రాత్రి చోటుచేసుకుంది. వివరాలు.. ఫిరంగిపురం గ్రామానికి చెందిన పోలంకి బాలశౌరి జోసఫ్‌కుమార్(32) గుంటూరులో ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీలో రికవరీ ఏజెంట్‌గా పనిచేస్తున్నాడు. రోజు మాదిరిగానే ఫిరంగిపురం నుంచి ద్విచక్ర వాహనంపై గుంటూరు వచ్చి పని ముగించుకుని తిరిగి వెళ్తుంటాడు. గురువారం పెళ్లిరోజు కావడంతో భార్య బి.రోజాను ద్విచక్ర వాహనంపై షాపింగ్ చేసేందుకు గుంటూరు తీసుకెళ్లాడు. షాపింగ్ ముగిసిన అనంతరం భార్యను బస్సు ఎక్కించాడు. తన పనులు ముగించుకుని రాత్రి ద్విచక్ర వాహనంపై బయల్దేరాడు. మార్గమధ్యంలో పేరేచర్ల గుంటూరు బ్రిడ్జి సమీపంలో వెనుకగా వస్తున్న లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే జోసఫ్‌కుమార్ మృతి చెందాడు. పోలీసులు ఘటనా స్థలాన్ని సందర్శించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి ఏడు నెలల బాబు ఉన్నాడు.

హైవేపై వ్యక్తి..

పిట్టలవానిపాలెం: అతివేగం ఒకరి ప్రాణాలు తీయగా మరో ఇద్దరు తీవ్ర గాయాలపాలయ్యారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. పిట్టలవానిపాలెం మండలం చందోలు జాతీయ రహదారిపై అధిక వేగంతో ద్విచక్రవాహనంపై ముగ్గురు యువకులు ప్రయాణిస్తున్నారు. చందోలు శివారులోని జాతీయ రహదారి పక్కనే నూతనంగా నిర్మిస్తున్న బస్టాప్‌ను వేగంగా ఢీకొన్నారు. వీరిలో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మిగిలిన ఇద్దరు యువకులకు తీవ్రంగా గాయాలయ్యాయి. క్షతగాత్రులను అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. వీరందరిది చెరుకుపల్లి మండలం తుమ్మలపాలెం గ్రామంగా చెబుతున్నారు. మృతుడు పగడాల ఇంద్రకరణ్ రెడ్డిగా గుర్తించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. చందోలు ఏఎస్ఐ దాసు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE
■ గుంటూరు జిల్లాలో శ్రీ భ్రమరాంబపురం కాలనీ & మల్లికార్జునపురం కాలనీ & జనచైతన్య వెంచర్‌లో ఆజయ్,విజయ్, ప్రగతి, అర్జున్, దివ్య, భారతి ప్లాట్లు అ/కొ. సం: 9848886831. మన్నెం లక్ష్మణ్ గార్డ్
■ గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో యాక్సిస్ బ్యాంక్ దగ్గరలో 144 చ.గ. ఇండిపెండెంట్ ఇల్లు, ఖాళీ స్థలములు అమ్మబడును కలవు. 7396704509, 7989688751

PLOT FOR SALE
■ బాపట్ల–రేపల్లె రూట్ NRతోట నందు పీటర్ వేణు వాటర్ ప్లాంటు ఎదురు 192 చ.గ॥ తూర్పు ఫేసింగ్ స్థలం అమ్మబడును 9248047888

SITE FOR SALE
■ రేపల్లె నుండి పెనుమూడి రోడ్‌లో 45 అడుగుల లోతు 96 అడుగుల వెడల్పు. తూర్పు ఫేసింగ్ 10 సెంట్లు సైట్, వైనరాయ్, హోటల్ పక్కన సైట్ అమ్మబడును. ఫోన్: 98931 07955

TOLET COMMERCIAL
■ Hospital/Clinic for rent. Full furnished Clinic with Pharmacy. Next to Jayabheri The Capital with big compound. Ph: 99662 28370 (Whatsapp)

TOLET
■ అద్దంకి టౌన్ కళానిపాలెం మండపం వద్ద గల షాపింగ్ కాంప్లెక్స్ నందు 5షాపులు మరియు ఒక బంకు అద్దెకు ఇవ్వబడును. ఆసక్తిగల వారు సం॥ 9000817338, 8848749979

SERVICES

FUNCTION HALL
■ తెనాలి JMJ కాలేజ్ ఎదుట ఫ్యామిలీస్ కొరకు మిని ఫంక్షన్‌హాల్ (AC) కలదు & వృద్ధుల ఆశ్రమము(AC) నెలకు 6000 రూ.ఫీజతో కలదు. ఫ్రెష్ ఫుడ్, బేబీ... 6303983067, 7382961407

GOLD FINANCE
■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నది విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299
■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నది విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999
బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నది ఈరోజు ఆన్‌లైన్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్ (100% జెన్యూన్) ✆ 945 945 3338

MISSING
■ Thumati Rani W/o Chandram (Late), D.No: 39-73/1, 12th line, Nehru nagar, Guntur. I lost the original Jagananna D.Patta No. GNT00710773 when I am shifting house Mangaldas nagar to present address. If any one found contact: 9440838564

NAME CHANGE
■ I, KOTIKAM LOHITH SAI RAGHAVA (Old Name) S/o Kotikam Siva Chandra Sekhar, R/o 16-5-357, 1st Line Balaji Nagar, Old Guntur-522001, A.P. I Changed My Name KOTIKAM LOHIT RAGHAVA. Hence forth, I will be Known as KOTIKAM LOHIT RAGHAVA. 9642300696
■ I, KOTIKAM LAKSHMI CHETANA (Old Name) D/o Kotikam Siva Chandra Sekhar, R/o 16-5-357, 1st Line Balaji Nagar, Old Guntur-522001, A.P. I Changed My Name KOTIKAM CHETANAA. Hence forth, I will be Known as KOTIKAM CHETANAA 9642300696
■ Present name : Kotikam Chetanaa. Old Name : Kotikam Lakshmi Chetana D/o Kotikam Siva Chandra Sekhar, 16-5-357, 1st line, Bajaji nagar, Old Guntur, Guntur-522001 9642300696

OLD AGE HOME
■ గుంటూరు తెనాలి నందు అనాథలకు, వృద్ధులకు, వితంతువులకు వసతి కలదు. మహిళ మండలి సంస్థలకు సైతం కలదు. ఫిజియో థెరపి ట్రీట్‌మెంట్ కలదు 8977365999

TOURS & TRAVELS
■ శ్రీరామ మోహన ట్రావెల్స్ వారి చార్‌ధామ్ యాత్ర 02-06-2023 న 24 రోజులు. టిఫిన్, భోజనం, వసతి ఏర్పాట్లు. అన్నవరం, పూరి, గయ, కాశి, ఢిల్లీ, అరుణాచల్ & చార్‌ధామ్ యాత్ర. కుమారి 96408 54757

WANTED
■ ఆదిత్య ఎడ్యుకేషనల్ సర్వీస్ నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. Qul: Inter-డిగ్రీ. సంప్ర॥ అరండల్‌పేట, 10/1లైను, గుంటూరు 9441755496
■ Wanted Telecallers (Ladies) and data entry operators (any degree qualification) Accountant (MBA backdrop) LSD group, Autonagar, Guntur 9133886741 isdgroupgnt@gmail.com
■ గుంటూరు అమరావతిరోడ్ మరియు గోరంట్ల లోని Madras Premium Coffeeలో పని చేయుటకు ఆసక్తి కలిగిన యువతి/ యువకులు కావలెను. 8గం॥డ్యూటీ, జీ.11వేలు. 8409983998
■ నల్లగి నుండి 5 వరకు లేడీ టీచర్లు & లేడీ PET, లేడీ క్లర్కులు, ఆయాలు, కారు డ్రైవరు కావలెను. శ్రీవికాస్ మోడల్ స్కూల్స్ 7వ లైను పెదకాకాని (Main Office) 8వ లైను, సీతారామనగర్, 1వ లైను మంగదాస్ నగర్, గుంటూరు.
■ మేనేజర్లు కావలెను. వయసు 30–35 సం॥లోపు వారు అర్హత ఏదైనా డిగ్రీ పాస్, కంప్యూటర్ నాలెడ్జి. అర్హతను బట్టి మంచి జీతం ఇవ్వబడును. సంప్ర: చిన్నారి లోకం, పోరమ్ బాలీవుడ్ థియేటర్స్ దగ్గర లక్ష్మీపురం రోడ్, గుంటూరు. 6300435839
■ అతిథిగృహవుడ్స్ లక్ష్మీపురం, హరిహరమహల్ గుంటూరు నందు పనిచేయుటకు సేల్స్‌గర్ల్స్ పింకివంటలు చేయుటకు హెల్పర్స్ మహిళలు కావలెను. టైం: 8 AM to 8 PM/ 9 AM TO 7 PM. జీ: రోజుకు 500/- ఏరోజు జీతం ఆరోజే ఇవ్వబడును. సంప్ర: 9396971898
■ Wanted Teachers for all Subjects. Interviews areon 21st May 23. Care School, Pittalavanipalem, cont: 8374867399, 9849118263
■ Wanted Female HR Recruters 10 Nos. Salary: 10-15k, Qualification: Any Degree with Comp. Knowledge. Speaking English & Hindi, Interview Venue: SBA & Co, 5/3 Royalcafe Above, Arundelpet, Guntur. Ph: 8500053090/ 8985689991
■ కాపీరైటర్స్ కమ్ ప్రూఫ్‌రీడర్స్ కావలెను. MA, తెలుగు టూ ఇంగ్లీష్, ఇంగ్లీష్ టూ తెలుగు ట్రాన్స్‌లేషన్ చేయగల సామర్థ్యం ఉన్నవారు రెజ్యూములను hoadvtjobs @gmail.com కు పంపగలరు.
■ బార్ & రెస్టారెంట్ నందు పనిచేయుటకు వెయిటర్స్, సప్లయర్స్, లిక్కర్‌బాయ్స్, వాచ్‌మెన్, క్యాషియర్స్ కావలెను. భోజనవసతి సౌకర్యం కలదు 8143198968, 7075338938
■ ప్రముఖ సంస్థ నందు గుంటూరులో పనిచేయుటకు స్త్రీపు కావలెను. అ: 7th-డిగ్రీ(P/F), వ: 18-35 సం॥ జీ: 12,000–30,000, సంప్ర॥ 8030863434, 8801227266
■ యడ్లపాడులోని Spices Park లో పనిచేయుటకు Male, Female Workers & సెక్యూరిటీ గార్డులు కావలెను. సంప్ర॥ 7731864444, 9640471999
■ ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. జీతం: 8వేలు–10వేలు.సంప్ర॥ 8886504841
■ సెయింట్ జోసెఫ్(సి.బి.ఎస్.ఈ) స్కూల్, పెదకాకాని నందు ఇంగ్లీష్, సోషల్, హిందీ, 10th మ్యాథ్స్, కంప్యూటర్ సబ్జెక్టులు బోధించుటకు టీచర్లు కావలెను. 8985000039 (ఇంటర్వ్యూలు జరుగుచున్నవి).
■ Wanted Female B.Pharmacist, D. Pharmacist 8 hours shift and experience lady computer operator, ANM, GNM Nursing staff 8498999939, 9030213662
■ Wanted Regular Teachers (English Medium) Qualified to Teach from 1st to 10th Class for All Subjects Contact: KGH School, Kantamrajukonduru, Duggirala ✆ 9000747097
■ HDFC/ ICICI/ Kotak/ Axis వంటి ప్రైవేటు బ్యాంకులలో కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగాలు కలవు. Age: 40లోపు, జీ: 21500/-సంప్ర: 7671027880. GNT+VIJ
■ గుంటూరు బస్టాండ్ దగ్గర ఆఫీస్ నందు పని చేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. Qualification: 10th to Degree, Salary: 8000-9000/- Time: 9 AM - 6 PM. Ph: 9989396775
■ Intel School, PERECHERLA Wanted NS Teachers to teach 8th, 9th and 10th Classes Full/ Part time, Salary Rs: 23,000-25,000 ✆ 9908098073
■ Wanted Female Telecallers for an Educational Consultancy in Lakshmipuram. Salary Range 10k to 15k, Qul: Degree. Cont: 9985145353
■ Ikshana హోమ్ హెల్త్‌కేర్ సర్వీసెస్ శ్రీమంతుల ఇండ్లలో పేషెంట్లను చూసుకొనుటకు ఆడ మగ స్టాఫ్ కావలెను.జీ:15000–25000. ఫ్రీఫుడ్+రూమ్ 7337313353, 7337387879
■ గుంటూరులోని ఆఫీసు నందు పనిచేయుటకు లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. జీతం: 7000/- టైమింగ్స్ 9 AM-5 PM, వయసు: 18–30సం॥ ఫోన్: 8686097929, 8978555136
■ ప్రముఖ కంపెనీ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్ టైమ్/ఫుల్‌టైమ్ పోర్టల్ వర్క్ అర్హులైన స్త్రీ/పురుషులు కావలెను. జీతం : 15000 + ఇన్సెంటివ్స్. శ్రీ బిజినెస్ కొరకు 8341371684
■ జయలక్ష్మి హోండా టు వీలర్ షోరూం గుంటూరు నందు పనిచేయుటకు అసిస్టెంట్ సేల్స్ మేనేజర్స్, సేల్స్‌ఎగ్జిక్యూటివ్స్, సర్వీస్ ఫోర్ ఇన్‌ఛార్జ్, సర్వీస్‌అడ్వైజర్స్, టెలికాలర్స్ కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. 9614455555
■ తెనాలిలో ప్లేస్కూల్ మరియు ఫిజియోతెరపీ వృద్ధుల ఆశ్రమము నందు క్యాంపస్ నందే ఉండి ఉద్యోగం చేయుటకు B.Ed టీచర్స్ B.P.T ఫిజియోలు నర్సులు కావలెను 8712100939, 8977365999
■ పల్నాడుజిల్లా పిడుగురాళ్ళ దగ్గర్లో బ్రాహ్మణ ఇంట్లో వంట పని, ఇంటిపని చేయుటకు భార్య భర్తలు ఇద్దరు కావలెను. బ్రాహ్మలు / వైశ్యులు సంప్రదించగలరు.మంచిజీతం 8808422018
■ బట్టలషాపు నందు పనిచేయుటకు పురుషులు/ స్త్రీ సేల్స్‌మెన్ + హెల్పర్స్‌గా కావలెను. కొత్తవారికి పని నేర్పబడును. 4/1 అశోక్‌నగర్, గుంటూరు 9652161223
■ ఆఫీసుల, షోరూమ్‌లు, షాపింగ్ మాల్స్, Ltd కంపెనీలో 10th,ఇంటర్,డిగ్రీ,B.Tech చదివి జాబ్ కొరకు ఉంటున్న వారికి మా సంస్థ ద్వారా ప్లేస్‌మెంట్స్ కలవు ఒక్క ఆఫీస్ వర్క్. సంప్ర: 9963255441
■ గుంటూరు సిటీలో ఇంట్లోనే ఉండి పని చేయుటకు ఏ భాధాకాలం లేని 40సం॥లు లోపు మహిళా పనిమనిషి కావలెను. జీతం: 10,000/- సంప్ర॥ 9848248229
■ గుంటూరు, కాకినాడలో చిన్న క్యాంటీన్ నందు సుమారు 50మందికి టీ,టిఫిన్స్ చేయుటకు ఉ.8 గం॥ నుండి సా॥6గం॥వరకు చేసే అనుభవం గల సీనియర్‌మహిళలుకావలెను 8977365999
■ గుంటూరునందు Bi.PCఇంటర్ పాసైనవారికి ఫిజియోథెరపి డిప్లొమా కోర్సు (BPT) సీట్లు కలవు. BPTపాసైన వారికి MPTసీట్లు కలవు 04867,9573928218
■ ఉచితంగా అల్యూమ్ డిజైనింగ్ వర్క్ నేర్పించి ఉద్యోగం కల్పించబడును. బేసిక్ జీతం కలదు. ఫ్రీలుకు మాత్రమే. అ:10th,ఇంటర్, డిగ్రీ 70933 33233
■ గుంటూరు & తెనాలి నందు గల ప్రముఖ కళాశాలలో పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ & లేడి కంప్యూటర్ ఆపరేటర్స్ & MLT బోధించుటకు ఫ్యాకల్టీ కావలెను. 9182179359, 8885999177
■ ప్రముఖ సంస్థలో పనిచేయుటకు స్వీట్స్, హాట్స్, పకోడి, కారం పొడులు తయారు చేయుటకు అనుభవం గల వంట స్టాఫ్ M/F కావలెను. 8309819518
■ Wanted Girls Aged 18-24 Years to Work as Sales Girls in a Jewellery Showroom. Harsha Jewellers, Fruit market, Lalapet, GNT 9700311201, 7702472061
■ చీరాల BPCL పెట్రోల్ బంకు నందు పనిచేయుటకు 10th అర్హతతో 5 గురు పంపుబాయ్స్ B.Com అర్హతతో ట్యాలీ తెలిసిన (2)కు సూపర్ వైజర్స్ కావలెను. SS ఏజెన్సీ ✆ 94419 01059
■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా రోజుకు 50 మెసేజ్‌లు పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సాప్ చేయండి. వివరాలకు కాల్‌చేయండి 95736 39520, 90596 39520
■ మార్టూరు బాపట్ల జిల్లా శ్రీ శారదానికేతన్ పబ్లిక్ స్కూల్ CBSE నందు అనుభవం కల్గిన PGT, TGT, టీచర్స్ మ్యాథ్స్, ఫిజిక్స్, ఇంగ్లీష్, తెలుగు, PET, కంప్యూటర్ సైన్స్ వార్డెన్లు కావలెను. ✆ 85001 44199
■ ప్రముఖ బ్యాంకు నందు పని చేయుటకు డిగ్రీ అర్హత కల CSO, క్లర్క్, క్యాషియర్, బ్యాంక్ ఆఫీసర్ అర్జెంటుగా కావలెను. (M/F) ఒరిజినల్ సర్టిఫికేట్స్‌తో సంప్రదించండి. 80009 86494
■ చిలకలూరిపేటలో కన్‌స్ట్రక్షన్ కంపెనీలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం: 10,000/-. శ్రీ రాజరాజేశ్వరి సెక్యూరిటీ సర్వీసెస్. 8008202789, 7032559533.
■ సెక్యూరిటీ గార్డ్స్ గుంటూరు మరియు పరిసర ప్రాంతాలలో 12 గం॥ డ్యూటీ చేయుటకు అర్జంట్‌గా కావలెను. ✆ 94902 48039, 94903 80213
■ HYD లోని ఇంటర్ నెట్ సంస్థలో Cable work చేయుటకు వర్కర్స్ కావలెను. జీ॥ 9000/-& ఫ్రీ భోజనం + ఉచిత వసతి సౌకర్యం. No Qualification సంప్ర॥ సెల్: 8080555368.
■ ప్రముఖ NMR - సంస్థా ఇన్‌ఫ్రా ప్రై॥ L.L.P రియల్ ఎస్టేట్ సంస్థలో M/F మార్కెటింగ్ స్టాఫ్ కావలెను. Q: 7th - డిగ్రీ. జీ॥ 15000/- + ఇన్సెంటివ్స్ (20,000/- వరకు) + ప్రీరూమ్ + ఫ్రీఫుడ్. సం॥ ✆ 83744 22384
■ హాస్పిటల్ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం, జీ. 16K–18K విజయవాడ. ఫోన్: 9640528899, 9640648899

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ప్యాక్ రూ. 475/- మాత్రమే (4లైన్లు)
ప్రతి అదనపు లైను రూ. 100/- మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ప్రతి ప్రకటనకు G.S.T. 5% అదనం
ఈ ఫోన్లలో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
97030 13015
97034 67843
92904 02000

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రత్యుత్తరం పంపాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తాపత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

కెనరా బ్యాంక్ Canara Bank
ఎస్ఎమ్ఇ బ్రాంచ్, విజయవాడ (4470)
పంటకాలువ రోడ్డు, విజయవాడ, ఆంధ్రప్రదేశ్.
ఫోన్: 0866-2544770, 8331015770

స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఈ-వేలం ప్రకటన.

[illegible] ... (అకౌంట్ నెం. 125001447066 మరియు 170001567850 ...) ... రూ. 88,86,686/- ... తేది 21.06.2023 ... [illegible]

ఈ-వేలం తేది & సమయం: 21-06-2023, ఉ॥ 10.30 గం.లకు
రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును ఆర్.టి.జి.ఎస్ / నెఫ్ట్ / ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరా బ్యాంక్, విజయవాడ ఎస్ఎమ్ఇ బ్రాంచ్ వారి అకౌంట్ నెం: 209272434, IFSC Code: CNRB0004470
చివరి తేది:19.06.2023, సా॥ 5.00 గం. లోపుగా చెల్లించవలెను.

[illegible]

రిజర్వు ధర: రూ.40,35,000/- ధరావత్తు సొమ్ము: రూ. 4,03,500/-

[illegible]

రిజర్వు ధర: రూ.60,48,000/- ధరావత్తు సొమ్ము: రూ. 6,04,800/-

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, స్పెషలైజ్డ్ ఎస్ఎమ్ఇ బ్రాంచ్ మేనేజర్ గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 0866-2544770, సెల్: 8331015770
ఇ-వేలం విధానం కొరకు దయచేసి సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com శ్రీ పి. ధరణీకృష్ణ, మొబైల్: 9948182222.
తేది: 18.05.2023, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్